# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :220 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 06-11-2024 | పేజీలు:4 వెల: 2.00


### మాజీ మంత్రి సత్యనారాయణ కన్నుమూత

అమరావతి, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ (99) మంగళవారం ఉదయం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం పెదగోగాడలోని నివాసంలో కన్నుమూశారు. మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తొలిసారిగా 1983 ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతల్లో ఆయన ఒకరు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ సమయంలో ఆయనకు టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ పార్టీ తరఫున నాలుగుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా పోటీ చేసి గెలుపొందారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో కేబినెట్‌లో పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రిగా సేవలందించారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా, అసెంబ్లీలో అంచనాల కమిటీ చైర్మన్‌గా వివిధ హోదాల్లో పని చేశారు.

# రాష్ట్రంలో మరోమారు సమగ్రసర్వే




హైదరాబాద్,నవంబర్5: రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది.ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి. సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ ప్రక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.సర్వే సమయంలో కుటుంబం నుంచి తీసుకున్న సమాచారం విషయంలో గోప్యత పాటించాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయాన్ని గణకులు ముందుగానే యజమానికి వివరిస్తారు. ఎక్కడా ఈ సమాచారం బయటపెట్టరని హామీ ఇస్తారు. ఫారంలోని వివరాలన్నీ నింపిన తర్వాత వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. గణకులు వివరాలను డేటాఎంట్రీ కేంద్రంలోని ఆపరేటర్‌కు ఇచ్చి వాటిని పూర్తిచేయిస్తారు. ఆ సమయంలోనూ ఫారాలను గోప్యంగా ఉంచడంతో పాటు ఆ డేటాను ఇతరులతో పంచుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. రోజువారీ నిర్వహించిన సర్వే వివరాలు, పురోగతిని సాయంత్రం 6 గంటల్లోపు ప్రణాళికశాఖకు పంపించాలి.రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంటే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయడానికి శాసనసభ తీర్మానం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగు పరిచేందుకు, అన్నివర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపింది. ఈ సర్వేకు ప్రణాళికశాఖ నోడల్ విభాగంగా వ్యవహరిస్తోంది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. జిల్లా, మండల నోడల్ అధికారులు.. ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)ల గుర్తింపు, గణకుల నియామకం, ఇళ్ల జాబితా, డేటా ఎంట్రీతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంటుంది. సెన్సెస్ డైరెక్టరేట్ నుంచి ఈబీ మ్యాపులు తీసుకోవడం, లేనిప్రాంతాల్లో కొత్తవాటిని రూపొందించాల్సి ఉంటుంది.దాదాపు 80 వేల మంది ఉద్యోగులు సర్వేలో పాల్గొంటారు. వీరిలో విద్యాశాఖ నుంచి 48,229 మంది ఉంటారు. ఉపాధ్యాయులే కాకుండా ఇతర కేటగిరీల ఉద్యోగులను సైతం వీలును బట్టి సర్వేకు వినియోగిస్తారు.సర్వే చేయడానికి ఇళ్లను ఈబీలుగా విభజిస్తారు. ఒక గ్రామంలో కనీసం 175 కుటుంబాలుంటే మొత్తంగా దాన్ని ఒకే ఈబీగా నిర్ణయించి ఒక గణకుడికి అప్పగిస్తారు. అంతకన్నా ఎక్కువ కుటుంబాలుంటే వాటిని చిన్న యూనిట్లుగా.. కనీసం ఒక్కో ఈబీలో 150 ఇళ్లు ఉండేలా విభజించి గణకులను నియమించి సర్వేను సకాలంలో పూర్తిచేస్తారు. ఈ నెలాఖరుకల్లా సర్వే పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఆరు గ్యారంటీల అమలుపై మాట్లాడిన తర్వాతే రాష్ట్రంలో పర్యటించాలి

రాజన్న సిరిసిల్ల:రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా వెజిటేబుల్ మార్కెట్ సౌచాలయాలకు భూమి పూజ సీసీ రోడ్లు నిర్మాణాన్ని ప్రారంభించారు.అలాగే, లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక, బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై మాట్లాడిన అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించాలని డిమాండ్ చేశారు. అలాగే, మూసి సుందరీకరణకు మేం వ్యతిరేకం కాదు.. 15 వేల కోట్ల అంచనాలతో పూర్తయ్యే మూసీ నది సుందరీకరణను రూ. 1,50,000 కోట్లతో చేస్తామనడానికి వ్యతిరేకం చెప్పుకొచ్చారు.ఇక, మూసి సుందరీకరణలో పేదలకు నష్టం కలిగిస్తామంటే సహించం అని బండి సంజయ్ తెలిపారు. మూసి ప్రాజెక్టు టెండర్లను కాంగ్రెస్ హై కమాండ్ అల్లుడికి కట్ట పెట్టాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. హైడ్రా నుంచి ప్రజల దృష్టి మరలించడానికి మూసి అభివృద్ధి నాటకం ఆడుతుంది.. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రకటనలు ఇస్తుంది.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల సొమ్మును పంజాబ్లో రైతులకు



పంచినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ హై కమాండ్ కు కప్పం కడుతూ మహారాష్ట్రలో పేపర్ ప్రకటనలు ఇస్తుందని ఆరోపించారు. సర్పంచ్ పెండింగ్ బిల్లుల సమస్యలపై మొదట స్పందించింది బీజేపీ పార్టీ.. సర్పంచుల సమస్యలకు కారణమైన బీఆర్ఎస్ ఏ రకంగా పోరాడుతుంది అని ప్రశ్నించారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్న ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ కమ్యూనిస్టులు మాట్లాడడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు.

# రాహుల్.. 'శోక్'నగర్‌కు వెళ్లండి



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైరయ్యారు.ఈ మేరకు హరీశ్‌రావు మంగళవారం ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు చేశారు.'రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువతను తప్పుదోవ పట్టించింది.రాహుల్ గాంధీ మీరు సందర్శిస్తున్న ప్రదేశంలోనే విద్యార్థులను మీ 'ప్రజా సర్కార్' కొట్టిందని మీకు తెలుసా? వాగ్దానం చేసిన 2 లక్షల ఉద్యోగాల్లో 10 శాతం కూడా భర్తీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్పీఎస్సీని టీజీపీఎస్సీగా మార్చారు. అలాగే జాబ్ క్యాలెండర్‌ను ఉద్యోగం లేని క్యాలెండర్‌గా మార్చితే సరిపోయేది.యువ వికాసం కింద రూ.5 లక్షల హామీ ఖాళీ గ్యారెంటీగా మారడంతో తెలంగాణ యువతకు అభద్రతాభావం ఏర్పడింది.అశోక్ నగర్‌ని మళ్లీ సందర్శించండి.కాంగ్రెస్ ప్రభుత్వం అశోక్ నగర్ ను 'శోక్ నగర్'గా ఎలా మార్చిందో కళ్లారా చూడండి'అని హరీశ్‌రావు రాహుల్ హైదరాబాద్ పర్యటనపై సెటైర్లు వేశారు.

# అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటిస్తున్నారు..

కాన్‌బెర్రా: అతివాద శక్తులకు కెనడా రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ )మండిపడ్డారు. ఇటీవల అక్కడి హిందూ ఆలయంపై జరిగిన దాడిని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడ జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనడాపై విరుచుకుపడ్డారు."ఆ దేశం గురించి మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా. మొదటిది.. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇతరులపై ఆరోపణలు చేసే పద్ధతిని పాటిస్తూ వస్తోంది. రెండోది.. మా విషయంలో భారత దౌత్యవేత్తలపై కెనడా నిఘా పెట్టింది. ఈ తరహా చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇక మూడోది.. ప్రస్తుతం మనమంతా చూస్తున్నది..! అందుకు ఈ వీడియోనే (ఆలయంపై దాడి ఘటనకు సంబంధించిన దృశ్యాలు) సాక్ష్యం. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే.. అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కలిస్తున్నారనే విషయం అవగతం అవుతోంది" అని జైశంకర్ పేర్కొన్నారు.విదేశాంగ మంత్రి జైశంకర్ నవంబరు 3న ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. ఏడో తేదీన పర్యటన పూర్తి కానుంది. ఈ క్రమంలోనే ఆయన కెనడాలో జరిగిన చర్యను ఖండించారు. కాగా.. కెనడాలో హిందూ ఆలయం లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ జెండాలతో సిక్కు వేర్పాటువాదులు వీరంగం సృష్టించారు. కర్రలతో హిందూ సభ మందిరం ప్రాంగణంలోని వ్యక్తులపై దాడికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఉద్దేశపూర్వంగా చేసిన విధ్వంసక ఘటన అంటూ కెనడాపై భారత్ మండిపడింది.

**అమెరికా ఎన్నికల్లో ఎవరు గెలిచినా..**

మరోవైపు.. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలపై జైశంకర్ స్పందించారు. ఎవరు



గెలిచినా అగ్రరాజ్యంతో భారత్ సత్సంబంధాలు పెరుగుతూనే ఉంటాయన్నారు. "అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌తో సహా గత ఐదు ప్రభుత్వాల హయాంలో ఆ దేశంతో భారత్ సత్సంబంధాలు కొనసాగించింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇరుదేశాల మధ్య స్నేహబంధం పురోగతి సాధిస్తుందని ఆశిస్తున్నా" అని అన్నారు. గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# శాంతి భద్రతల విషయంలో రాజీ పడబోం...

అనంతపురం: శాంతి భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత.. అనంతపురంలో ప్రొబిషన్ డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్ లో హోం మంత్రి అనితతో పాటు డీజీపీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు. . ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీల నుంచి గౌరవ వందనం స్వీకరించారు హోం మంత్రి.. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డీఎస్పీలకు పథకాలను ఈ సందర్భంగా అందించారు హోం.అనంతరం అనిత మాట్లాడుతూ.. మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. .. ఇవాళ నేరస్థులు కూడా పోలీసులకు దొరక్కుండా అప్ డేట్ అవుతున్నారని చెప్పారు.. .. ఈ రోజు మనం అప్పాను కూడా నిర్మించుకోలేని పరిస్థితి ఉందన్నారు.. అయితే, లా అండ్ ఆర్డర్ ను పటిష్ఠం చేయాలని అంటూ మన ముందు చాలా టాస్క్ లు ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ శాంతి భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు..

**ప్రతి జిల్లాల్లో సోషల్ మీడియా పోలీస్ స్టేషన్ లు..**

ప్రతి జిల్లాల్లో సోషల్ మీడియా పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు కోసం ఆలోచిస్తున్నామని చెప్పారు.ఆర్థిక, రాజకీయ, గంజాయి ముసుగులో అనేక ఉన్మాదాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.. పోలీస్ యూనిఫాం




వేసుకున్నందుకు గర్వ పడండి.. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించండి అంటూ ట్రైనింగ్ పూర్తిచేసుకున్న డీఎస్పీలకు సూచించారు హోంశాఖ.

**దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ..**

ఈ కార్యక్రమంలో డీజీపీ ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ.. రెండూ ఉండాలి అంటూ డ్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీలకు సూచించారు ఏపీ డీజీపీ . త్వరలో అమరావతిలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీలు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

# ప్రగతి నగర్ లో బాపూజీకి అవమానం



హైదరాబాద్ :తెలంగాణలో దారుణం చోటుచేసుకుంది. గాంధీ విగ్రహం ధ్వంసం చేశారు కొందరు దుండగులు. హైదరాబాద్ లోని ప్రగతి నగర్ అంబిర్ చెరువు దగ్గర గాంధీ జయంతి రోజు ఆవిష్కరించిన గాంధీ విగ్రహానికి అవమానం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు హడావుడితో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి ఏర్పాటు రోజు నుండే అవమానపరుస్తున్నారు ఆకతాయిలు.గతంలో మలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఎక్కడా కనిపించలేదని చెబుతున్నారు గాంధీయవాదులు. గాంధీ విగ్రహం ముందే మందుబాబులు చిందులు అని, విగ్రహంకు పెయింట్ పోయింది అని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు అంటున్నారు స్థానికులు.

# ప్రైవేటు ఆస్తులపై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు



న్యూఢిల్లీ, నవంబర్ 5: ప్రైవేటు ఆస్తులపై ప్రభుత్వ హక్కుల పరిధి ఎంతవరకు అనే అంశంపై సుప్రీంకోర్ట్ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అన్నీ ప్రైవేటు ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులు ఉండబోవని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం పంపిణీ చేసేందుకుగానూ అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోజాలవని స్పష్టం చేసింది. ఈ మేరకు రాజ్యాంగ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కులు లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు 9 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం 8:1 మెజారిటీతో ఈ తీర్పు ఇచ్చింది. ఈ కీలక తీర్పుని సీజేఐ డీవై చంద్రచూడ్ ప్రకటించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బీ) ప్రకారం ప్రైవేట్ యాజమాన్యంలోని అన్ని వనరులను రాష్ట్రం స్వాధీనం చేసుకునే హక్కు లేదన్నారు. ఈ మేరకు గతంలో జస్టిస్ కృష్ణయ్యర్ ఇచ్చిన తీర్పును మెజారిటీ తీర్పు తోసిపుచ్చింది. ఆర్టికల్ 39(బీ) ప్రకారం ప్రైవేట్ ఆస్తులను 'సమాజ ముఖ్య వనరులు'గా పరిగణించవచ్చా?, పంపిణీ కోసం ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకోవచ్చా? అనే న్యాయపరమైన ప్రశ్నలపై సీజే చంద్రచూడ్‌తో పాటు మరో ఏడుగురు న్యాయమూర్తులు అనుకూలంగా తీర్పుఇచ్చారు. ఉమ్మడి ప్రయోజనాల కోసం రాష్ట్రాలు అన్ని ప్రైవేట్ ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చంటూ గతంలో వెలువడిన అన్ని తీర్పులను జడ్జిలు తోసిపుచ్చారు.

**సీజే చంద్రచూడ్ తీర్పులో ఏముందంటే..**

" కేవలం భౌతిక అవసరాలే అర్హతగా.. ఒక వ్యక్తికి చెందిన అన్ని ప్రైవేటు వనరులను కమ్యూనిటీ మెటీరియల్ రిసోర్స్‌గా పరిగణించకూడదని భావిస్తున్నాం. సందేహాస్పద వనరు గురించిన విచారణ రాజ్యాంగంలోని 39బీ నిబంధన కిందకు వస్తుంది. వనరుల స్వభావం, లక్షణాలు, సమాజానికి ఎంతవరకు ఉపయోగకరం, వనరుల కొరత, వనరుల పరిణామాలు వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజా విశ్వాస సిద్ధాంతం సమాజానికి సంబంధించిన వనరుల పరిధిలోకి వచ్చే ఆస్తులను గుర్తించడంలో దోహదపడుతుంది" అని సీజే చంద్రచూడ్ పేర్కొన్నారు.

## సంపాదకీయం

బుధవారం 06-11-2024

# విజయ్ కళగం నిలిచి గెలిచేనా?

'విజయ్ తన పార్టీ ప్రారంభ మహాసభ చాలా, చక్కగా విజయవంతంగా నిర్వహించాడు. అతనికి శుభాకాంక్షలు'.. తమిళ టాప్ హీరో, 'దళపతి' విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే)పైతమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ క్లుప్తంగా చేసిన గొప్ప కామెంట్ ఇది. తమిళ సినీ నిర్మాత, దర్శకుడు ఎస్.ఎ. చంద్రశేఖర్, సినీ నేపథ్య గాయని శోభ కుమారుడైన 50 ఏండ్ల విజయ్ జోసెఫ్ చంద్రశేఖర్ ఉరఫ్ విజయ్ పెట్టిన మరో ద్రవిడ పక్షంపై ఎవరికీ పెద్దగా అంచనాలు లేవు.తమిళనాడు రాజకీయ సంప్రదాయాలూ, ఆచారాలే అందుకు కారణం. ఐదు దశాబ్దాలుగా (1971–2021 అసెంబ్లీ ఎన్నికల వరకు) తమిళనాట అధికారం అన్నాడీఎంకే, డీఎంకే మధ్య బదిలీ అయ్యే ఆనవాయితీ టీవీకే స్థాపనతో మారిపోతుందా? లేక మరో తమిళ హీరో విజయకాంత్ స్థాపించిన డీఎండీకే మాదిరిగా మొదట మెరిసి చివరకు మాయమైపోతుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు తమిళ రాజకీయ విశ్లేషకులకు ఎదురవుతున్నాయి.పీఆర్పీ కావచ్చు లేదా రజనీకాంత్ మొదలుపెట్టి, నిలిపివేసిన రాజకీయ పార్టీ మక్కల్ సేవయ్ కచ్చి (ఎంఎస్‌కే) కావచ్చు.. వాటి ప్రారంభాలు ఘనంగానే ఉంటాయి. అదే తరహాలో విల్లుపురం జిల్లా విక్రవండిలో జరిగిన టీవీకే మొదటి ప్రజా సదస్సు అట్టహాసంగా ముగిసింది. 2008లో తిరుపతిలో జరిగిన పార్టీ స్థాపక సమావేశంలో డిజిటల్, ఎలక్ట్రానిక్ టెక్నాలజీల సాయంతో 'ప్రజారాజ్యం పార్టీ' పేరును తెలుగు మెగాస్టార్ కొణిదెల చిరంజీవి ఆవిష్కరించారు. మరో తెలుగు సినీ హీరో ఎన్టీ రామారావు మాత్రం 1982లో తెలుగుదేశం పార్టీ ప్రారంభ సమావేశాన్ని ఎలాంటి ఆర్భాటం లేకుండా సాదాసీదాగా నిర్వహించి, 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించారు. అన్ని పార్టీలూ టీడీపీ కావు కదా! తమిళనాట ఎందరో హీరోలు స్థాపించిన అనేక ప్రాంతీయ పక్షాలు అంటుకు లేకుండాపోయాయి. తమిళనాడులో ఒక రాజకీయ పార్టీ స్థాపించడం ఎంత తేలిక అంటే తమిళ తీవ్రవాద భావాలతో ఒక మోస్తరు పాపులారిటీ ఉన్న తమిళ నటుడు సీమన్ 2010లో శ్రీలంక అంతర్యుద్ధం ముగిశాక పెట్టిన 'నామ్ తమిళలార్ కచ్చి' (ఎన్‌టీకే) తన ఉనికిని ఫరవాలేదన్నట్టు కొనసాగిస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌టీకేకు 30 లక్షలకు పైగా (6.58%) ఓట్లు వచ్చాయి. సీమన్ కంటే ముందు తమిళ హీరోలు శరత్‌కుమార్, కార్తీక్ (తెలుగులో మురళీ) ప్రారంభించిన పార్టీలు ఇప్పుడు పత్తా లేకుండాపోయాయి. డీఎంకే నుంచి మొదట చీలిన వైగో (పాత పేరు వై.గోపాలసామి) పార్టీ ఎండీఎంకే కూడా తన ఉనికిని కాపాడుకోవడానికే పరిమితమైంది. డీఎంకే నేత, ఆ పార్టీ అధికారంలో ఉండగా స్పీకర్‌గా, కరుణానిధి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన డాక్టర్ ఎం.తమిళకుడిమగన్ వంటి నేతలు స్థాపించిన అనేక పార్టీలు కాలగర్భంలో కలిసిపోయాయి. అయితే, రజనీకాంత్ మాదిరిగా 70 ఏండ్లు నిండిన తర్వాత కాకుండా ఐదు పదులు వచ్చాకే ఇప్పటికీ యూత్‌ఫుల్‌గానే కనిపించే విజయ్ తాజాగా కొత్త పార్టీని ప్రారంభించారు. సినిమా రంగంలో సంపాదించుకున్న ఆస్తులతో విజయ్ కూడా రజనీకాంత్ మాదిరిగానే ఆర్థికంగా ఇబ్బందిలేని స్థితిలో ఉన్నారు. 2021 తమిళ అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు తన పుట్టినరోజైన 2020 డిసెంబర్ 12న ప్రకటించి, ప్రారంభించిన పార్టీకి ఎన్నికల చిహ్నం (ఆటోరిక్షా) కూడా వచ్చిన తర్వాత ఎంఎస్‌కే జెండా పీకేసి ఎన్నికల రాజకీయాల్లోకి రానని రజనీకాంత్ ప్రకటించారు. వయసు, ఆరోగ్యం రీత్యా రజనీకాంత్‌కు ఉన్న ఇబ్బందులు విజయ్‌కు లేవు. అయితే, అనేక ఇతర సమస్యలు తమిళనాడు శాసనసభ మరుసటి ఎన్నికల లోపు (2026 వేసవి) టీవీకేను ఉక్కిరిబిక్కిరి చేసే అవకాశాలు నిండుగా కనిపిస్తున్నాయి.ఈ సమస్యలను ఈ ఏడాదిన్నర కాలంలో విజయ్ తట్టుకుని నిలబడినా తమిళ ప్రజానీకం తమ దళపతిని ముఖ్యమంత్రి పీఠం ఎక్కిస్తారా? అంటే అది అంత తేలిక కాదని సునాయాసంగా చెప్పవచ్చు.మొదటి మహాసభలో విజయ్ ఎడాపెడా పంచ్ డైలాగులు, మాటల తూటాలు పెద్దగా పేల్చలేదు, విసరలేదు. కానీ, 'బీజేపీది ఫాసిజమైతే డీఎంకేది పాయసమా? బీజేపీ మాకు సైద్ధాంతిక శత్రువు అయితే డీఎంకే మా రాజకీయ ప్రత్యర్థి' అన్న విజయ్ మాటలు మాత్రం ప్రజలు, మీడియా, రాజకీయ విశ్లేషకుల దృష్టిని బాగా ఆకట్టుకున్నాయి. తోటి దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో మాదిరిగా కేంద్రంలో పాలకపక్షమైన బీజేపీ తమిళనాడులో సీట్లు, ఓట్ల శాతంతో ఎదుగుతున్న జాతీయపక్షం కాదు. బీజేపీ తన 45 ఏండ్ల ప్రస్థానంలో తమిళనాట ఐదు లోక్‌సభ, పది అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్న సందర్భాలు ఎప్పుడూ లేవు. అదీగాక తాము మతతత్త్వ వ్యతిరేక, లౌకిక పార్టీలమని చెప్పుకొనే పాలక, ప్రతిపక్ష ద్రావిడ పార్టీలు డీఎంకే, ఏఐఏడీఎంకే, పీఎంకే సహా అనేక చిన్నాచితకా పార్టీలు 1989 నుంచీ బీజేపీతో ఏదో ఒక ఎన్నికల్లో పొత్తుపెట్టుకుని, కూటమి కట్టినవే.ఏ రాష్ట్రంలోనైనా, ఎవరైనా సరే కొత్తగా రాజకీయ పార్టీని ప్రారంభించారంటే.. అక్కడి పాలకపక్షంపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టాల్సిందే. అందుకే ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకే ప్రభుత్వాన్ని అవినీతి నిండిన సర్కారుగా విజయ్ విమర్శించారు. అంతటితో ఆగకుండా కేంద్రంలోని హిందుత్వ పాలకపక్షం బీజేపీకి పెద్దగా హాని జరగని రీతిలో 'మతతత్వ, ఫాసిస్టు పార్టీ'గా దళపతి వర్ణించారు. గతంలో తాను నటించిన ఒక తమిళ సినిమాలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని, బీజేపీని ఎండగట్టే రీతిలో ఒక డైలాగ్ పలికినందుకు ఎదురైన అనుభవాల కారణంగా కాషాయపక్షాన్ని 'ఫాసిస్టు' అనే ధైర్యం విజయ్‌కి వచ్చిందనుకోవాలి. బీజేపీ ప్రధాన రాజకీయపక్షం కాని తమిళనాట ప్రధాని మోదీని, ఆర్ఎస్ఎస్ పరివారాన్ని ఎంతగా దుయ్యబట్టినా లేదా 1971 నుంచీ ఏదో ఒక ప్రధాన ద్రావిడ రాజకీయ పక్షం జూనియర్ భాగస్వామిగా ప్రతి ఎన్నికల్లో పోటీచేసి (రాజకీయాలు కన్నుమూసే వరకూ అర్థం కాని రాజీవ్‌గాంధీ హయాంలో జరిగిన ఒక్క 1989 అసెంబ్లీ ఎన్నికల్లో తప్ప) ప్రస్తుతం తమిళ పాలక కూటమిలో సేదదీరుతున్న కాంగ్రెస్‌ని దూషించినా టీవీకేకు చెప్పుకోదగిన సంఖ్యలో ఓట్లు రాలవు.విజయ్ రాష్ట్ర కేబినెట్‌లో కనీసం మంత్రి కూడా కాలేరు. రాబోయే 16–18 మాసాల్లో కొత్త తమిళ ప్రాంతీయపక్షం ప్రజలకు ఇవ్వజూపే గ్యారెంటీలు ఏమిటో, వాటిని జనం ముందు ఎలా పెడతారో అనే విషయాలే టీవీకే భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి.వయసు రీత్యా చూస్తే డీఎంకే వారసుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె.అన్నామలైల తరం వాడైన విజయ్ కూడా యువనేతగా కనిపిస్తారు. కానీ, ఇదొక్కటే శాసనసభ ఎన్నికల్లో కొత్త పార్టీకి అధికారం దక్కేలా చేయదు. మహా అయితే, దివంగత విజయకాంత్ పార్టీ డీఎండీకే 2011 ఎన్నికల్లో మాదిరిగా పాతిక ముప్పయి అసెంబ్లీ సీట్లు సంపాదించవచ్చు. 13 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఎన్నికల్లో మాజీ సీఎం జయలలిత నేతృత్వంలోని ఏఐఏడీఎంకేతో పొత్తుపెట్టుకోబట్టే విజయకాంత్

# నేతిబీర చందంగా...టీటీడి పాలకమండలి !



తిరుమల,క్విడ్‌ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచుర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్‌ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్‌కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్‌ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్‌ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్‌ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్‌ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్‌ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాంలో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు,సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్‌గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహంచి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. టీటీడీ ఇప్పటికైనా తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు తీసుకొని దర్శనాలు కేటాయించాలని చేసిన డిమాండ్‌పై చంద్రబాబు స్పందించక పోవడం దారుణం కాక మరోటి కాదు. డిసెంబర్‌లో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుదని కూడా హెచ్చరిం చారు. కాగా శ్రీవారి దర్శనా నికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే విషయాన్ని డయల్ యువర్ ఈఓలో శ్యామలా రావు స్వయంగా చెప్పిన విషయాన్ని అనిరుధ్ రెడ్డి ప్రస్తావించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తు న్నామని చెప్పారని తెలిపారు. అందుకే 'తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు టీటీడీ రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సమన్యాయం, గౌరవం కల్పించాలి. తెలంగాణలో భద్రాచలంతో పాటు ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రాముఖ్యత ఇచ్చి గౌరవిస్తున్నారు. తిరుమలలో కూడా తెలంగాణ సిఫారసు లేఖలు దర్శనాలు కేటాయించి గౌరవించాల్సి ఉంది.

# ఆ జిల్లాపై జగన్ స్పెషల్ ఫోకస్.. వ్యూహం ఫలిస్తుందా..?

అమరావతి,గత ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో కూటమి సాధించిన విజయంతో.. వైసీపీ దాదాపు నేలమట్టం అయిన పరిస్థితి వచ్చింది. ఫయన్స్ పార్టీకి కంచు కోటలు లాంటి జిల్లాల్లో సైతం అరకొర సీట్లు మాత్రమే వైసీపీ సాధించగలిగింది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడిప్పుడే ఓటమి నుంచి కోలుకుంటూ అప్పుడప్పుడు జగన్ జనంలో కనిపిస్తున్నారు. ఇక నేతలంతా వలస పోతున్న తరుణంలో కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు అలర్ట్ అవుతున్నారట మాజీ సీఎం. అందుకే మళ్లీ ఇప్పుడు నాడు కంచుకోటగా ఉన్న ఆ జిల్లాపై జగన్ ఫుల్ ఫోకస్ పెట్టారట. ఇంతకీ ఆ జిల్లా ఏంటి ? ఆ స్టోరీ ఏంటో చూద్దాం.

### ఏపీలో వైసీపీ కొంపముంచిన 2024 ఎన్నికలు

ఏపీలో 2024 ఎన్నికలు వైసీపీ కొంపముంచాయి. 2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాలని వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి మాత్రం ఎన్డీఏ కూటమి 12 స్థానాలలో విజయం సాధిస్తే.. ఫ్యాన్ పార్టీ రెండు స్థానాలకే చతికిలపడింది. వై నాట్ 175 టార్గెట్ తో ఎన్నికల బరిలో నిలిచిన వైసీపీ.. ఊపదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైందనే విమర్శలు వస్తున్నాయి. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నామంటూ లీడర్లు తెగ చెప్పుకొచ్చారు. కానీ ఊహించని రీతిలో ప్రజల తీర్పుతో కంచుకోటలన్నీ బద్దలు అవ్వడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో పడ్డారట పార్టీ అధినేత. నాయకులంతా వరుసగా పార్టీకి గుడ్ బై చెప్తున్న తరుణంలో.. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారట.

### నాయకులంతా వరుసగా పార్టీకి గుడ్ బై

వైసీపీ లీడర్లు అంతా వలసల బాట పడుతున్న తరుణంలో.. డిఫెన్స్ లో పడ్డారట జగన్. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ఫోకస్ పెట్టారట. అందుకోసమే రీసెంట్ గా ఉమ్మడి జిల్లాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంచార్జ్ లు పర్యటించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని ఆదేశించారట. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల కమిటీలు నియమించాలని సూచించారట. పార్టీ క్యాడర్లో ఎలాంటి అసంతృప్తి కలగాకుండా.. కాపాడుకోవాలని చెప్పారట జగన్. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాపై మాజీ సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారట.

### కర్నూల్ నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన ఎస్వీ

గతంలో కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బివై రామయ్య బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల అధిష్టానం ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్వీ మోహన్ రెడ్డిని నియమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్వీ అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. సీనియర్ పొలిటీషియన్ గా గుర్తింపు ఉండటంతో.. ఇప్పుడు కర్నూలు జిల్లాలో ఉండే ఏడు నియోజకవర్గాలను ఫోకస్ చేయాలని పార్టీ అధిష్టానం సూచించడంతో ఆ పనిలో ఎస్వీ మోహన్ రెడ్డి నిమగ్నమయ్యారట.

### 2011లో జగన్ ఓదార్పు యాత్రకు ఎస్వీ మోహన్ మద్దతు



ఎస్వీ మోహన్ రెడ్డి తండ్రి ఎస్వీ సుబ్బా రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీనియర్ పొలిటిషియన్ గా ఉంటూ మాజీ మంత్రిగా చేశారు. తన తండ్రి జాడలో నడుస్తూ మోహన్ రెడ్డి కూడా తనదైన స్టైల్ లో కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. 2011లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రకు ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి జగన్ కు మద్దతుగా నిలిచారు. 2014 సంవత్సరంలో వైసీపీ కర్నూల్ సిటీ సీటు కేటాయించగా.. టీడీపీ అభ్యర్థి టీజీ వెంకటేష్ పై విజయం సాధించారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో.. 2016లో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అయితే 2019 ఎన్నికలలో కర్నూలు ఎమ్మెల్యేగా టీడీపీ.. మోహన్ రెడ్డికి సీటు కేటాయించకపోవడంతో మళ్లీ వైసీపీ గూటికి చేరుకున్నారు.

### 2019 హాఫిజ్ ఖాన్ కు విజయం కోసం కృషి చేసిన ఎస్వీ

2019 ఎన్నికల్లో కర్నూలులో మరో బలమైన నేత హాఫిజ్ ఖాన్ కు సీటు కేటాయించడంతో.. ఎస్వీ మోహన్ రెడ్డి ఆయన విజయం కశవం కృషి చేశారు. గతంలో చిన్నపాటి గ్రూప్ తగాదాల వల్ల హఫీజ్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య కొంత డిస్టెన్స్ వచ్చిందట. ఎవరి క్యాడర్ వారిది అన్నది అన్నట్లుగా వ్యవహరించడంతో.. పార్టీ అధిష్ఠానం 2024 ఎన్నికల్లో నూతన అభ్యర్థి ఇంతియాజ్ కి అవకాశం ఇచ్చింది. దాంతో ఎస్వీ వర్గం, హఫీజ్ ఖాన్ వర్గం.. జగన్ ఆదేశాలతో ఇంతియాజ్ కి సపోర్ట్ చేశారని అంటుంటారు. అయితే కర్నూల్ నగరంలో రెండు రూపాయల డాక్టర్గా పేరుగాంచారు ఇస్మాయిల్. ఆయన వారసులైన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ను రంగంలోకి దించినప్పటికి.. ఓటమి పాలవ్వడంతో.. ముగ్గురు నాయకులు ఏం చేయాలో తెలియక షాక్ కి గురయ్యారట.

### వ్యూహాలతో పార్టీ క్యాడర్ ని జగన్ కాపాడుకోగలుగుతారా?

కర్నూలు వైసీపీలో బలమైన పార్టీ కేడర్ ఉన్నప్పటికీ.. టీజీ భరత్ గెలుపొందడంతో ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టారట. అందుకే మళ్లీ అధ్యక్షుడుగా ఎస్వీ మోహన్ రెడ్డికి పగ్గాలు ఇవ్వటంతో పార్టీ నూతన ఉత్సాహంతో పుంజుకుంటుందని భావిస్తుందట. నాయకులంతా ఏకతాటి పైకి వచ్చి పనిచేయాలని జగన్ సూచించారట.

# దీపం జ్ఞానానికి ప్రతీక

శ్రీశైలం,శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీకం. ఈ నెలలో చంద్రుని వెన్నెలకాంతులు పౌర్ణమి రోజున నిండుగా భూమిపైకి ప్రసరిస్తాయి. స్వచ్ఛమైన పాలనురుగు లాంటి వెన్నెలను మనం పౌర్ణమి రోజున వీక్షించగలం. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఇక్కడ దీపాలంకరణ చేపట్టారు. క్షీరసాగర మథన సమయంలో వెలువడిన హాలహలాన్ని పరమేశ్వరుడు సేవించి తన గొంతులో వుంచుకున్నాడు. అయితే ఆ విష ప్రభావానికి శివుడు అస్వస్థతకు గురయ్యాడు. అగ్ని స్వభావం గలిగిన ఆ విషం నుంచి మహేశ్వరుడిని కాపాడమని అమ్మవారు అగ్నిదేవున్ని ప్రార్థించింది. అనేక సపర్యల అనంతరం శివుడు కోలుకున్నాడు. అగ్నిస్వభావం వున్న కృతికానక్షత్రానికి పార్వతీదేవి కృతజ్ఞతగా కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం ఏర్పాటుచేసింది. అందుకనే ఈ పౌర్ణమిని అత్యంత విశిష్టమైనదిగా పేర్కొంటారు. ఈ రోజున మహిళలు పగలంతా ఉపవాస దీక్షలో వుండి రాత్రి దీపారాధన చేయాలి. ఇంటి ముందు వాకిట్లలో, పుణ్యతీర్థాల్లో, దేవాలయప్రాంగణాల్లో , నదీతీరాల్లో, పుష్కరిణుల్లో దీపాలను వెలిగిస్తారు.ఇదో అద్భుతఘట్టం. కార్తీక మాసం ఆధ్యాత్మికపరంగా విశిష్టమైన నెల. ఈ మాసంలో అత్యంత పవిత్రమైనది కార్తీకపౌర్ణమి కావడంతో భగవంతుని కృపకు ఎంతో ఉపకరిస్తుంది. ఈ రోజున తమ శక్తికొలది దానాలు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మార్కండేయ పురాణగ్రంథం దానం చేస్తే మంచిదని ధర్మగ్రంథాలు పేర్కొంటున్నాయి. సంవత్సరంలో ప్రతి మాసానికీ ఒక్కొక్క విశిష్టత ఉంటుంది. అన్ని మాసాల్లోనూ కార్తికమాసానిది ఓ విశిష్టశైలి. ఇది హరిహరులకు ప్రీతికరమైన మాసమంటారు. హరి స్థితికారకుడైతే, హరుడు శుభంకరుడు. వీరిద్దరి ఆరాధన అంటే– మనం చరించే 'స్థితిగతి' సవ్యంగానూ, ఆచరించే ప్రతీ కర్మ శుభాలనిచ్చేదిగానూ ఉండాలన్న ఆశయసిద్ధికై అంతర్ముఖయానం గావించుకోవాలన్న దానికి ప్రతీక ఈ మాసమని చెబుతారు. కార్తికస్నానం, దీపం, వ్రతం, పౌర్ణమి, సమారాధన, ఉపవాసాలు, జాగరణలు భక్తితత్వాన్ని పెంచేవిధంగా ఉంటాయి. కార్తిక సోమవారాలు మరింత ప్రత్యేకం. మాసంలో ప్రాతఃకాలపు స్నానాలకు ఎంతో ప్రాముఖ్యమిస్తారు. ప్రాతఃకాలంలో చేసే స్నానం రుషీస్నానం, ఉత్తమమైంది. ఈ మాసం ప్రవేశించేనాటికి వర్షరుతువు సమాప్తమవుతుంది. వర్షజలధారలు సమస్తమూలికల సారాన్ని, భూపొరల్లోని ధాతువుల సారాన్ని కలగలుపుకొని నదుల్లోకి అంతర్వాహినిగా వచ్చిచేరతాయి. షధజలంలా జలప్రవాహాలు పరిఢవిల్లుతాయి. ప్రవాహవేగానికి ఎదురుగా నిలబడి స్నానమాచరిస్తే– జలప్రవాహాల్లో ఔషధీయగుణాలు, విద్యుత్ తరంగాలు దేహానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. స్నానానంతరం రావిచెట్టు, తులసి, ఉసిరిక చెట్ల వద్ద దీపారాధన, దైవారాధన చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వృక్షసంపద ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేస్తుంది. యజ్ఞ ద్రవ్యంగానూ ఉపయోగపడుతుంది. జ్ఞానానికి చిహ్నం దీపం. సర్వసంపదలు జ్ఞానంవల్ల లభిస్తాయి. ఈ మాసంలో దీపదానం ప్రాశస్త్యం చాలా ఉంటుంది. ఈ మాసం ఆసాంతం దీపారాధన చేసి చివరిరోజున వెలుగుతున్న వెండి ప్రమిదను దానంచేస్తే– అనంతపుణ్యఫలం, నకల ఐశ్వర్యాలు కలుగుతాయంటారు. జ్ఞానం సకల సంపదలకు నెలవు కాబట్టి, ఆ జ్ఞానాన్ని పదుగురికీ పంచి ప్రకాశవంతమైన జీవనవిధానాన్ని సమాజంలో నెలకొల్పాలన్న సందేశం ఇందులో ఉంది. మానవాతావరం దృష్ట్యా ఏకభుక్తమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష. ఈ కాలంలో జఠరాగ్ని మందంగా ఉంటుంది. దాన్ని చురుగ్గా ఉంచేందుకు ఏకభుక్తమే ఔషధం. అన్నార్తుల క్షోభ ఎటువంటిదో తెలుసుకోవాలన్నది ఉపవాసాల పరమార్థం. ఉపవాసం అంటే ఆహారంలేకుండా దినం గడపడమని కాదు– భగవస్సాన్నిధ్యంలో ఆ రోజును గడపడం. కార్తిక సోమవారాలది పెద్ద సందడి. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు. మారేడు దళాలతో పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుందని పురాణప్రవచనం. శివుడు ప్రేమ మయుడు. విశ్వప్రేమతత్వం అలవరచుకోవడమే శివసాయుజ్యం– అదే జీవన పరమార్థం.కార్తిక పౌర్ణమిరోజున శ్రీమహావిష్ణువును షోడశోపచారాలతో పూజిస్తే యశస్సును, సామ్రాజ్యవైభవాలను పొందుతారని 'పురంజయుని' చరిత్ర తెలియజెబుతోంది. ఇది చాతు ర్మాస్యం. కార్తిక శుద్ధ ఏకాదశితో చాతుర్మాస్య వ్రతం పరిసమాప్తమవుతుంది. మానవ జీవితకాలంలో సగం ఆయుష్షు నిద్రకే సరిపోతుంది. మేల్కొని ఉండే జాగ్రదావస్థ, జీవిత స్థితిగతులను సువ్యవస్థీకృతమైన విధానంలో నడుపుకోవాలి.

# వాటాల గొడవా?

అమరావతి,ముందు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని, ఆ తరువాత తన అధికార మదంతో కొట్లకు పడగలెత్తిన రాజకీయ నేత ఎవరైనా ఉన్నారంటే ఆయన వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే. అడ్డగోలు అక్రమ సంపాదనంతా తన కష్టార్జితమని నిస్సిగ్గుగా చెప్పుకోగలిగిన ధీశాలి కూడా ఆయనే. 2009 నుంచి 2024 మధ్య కాలంలో ఆయన ఆస్తులు వందల రెట్లు ఎలా పెరిగాయన్నది చిదంబర రహస్యమే. స్వేదం చిందించి, కంపెనీలు పెట్టి ఆస్తులను కూడబెట్టానని చెప్పుకుంటున్న జగన్.. 2009 ఎన్నికలకు ముందు కేవలం పది లక్షల రూపాయలలోపు ఆదాయం మాత్రమే ఉన్న వ్యక్తి 2024 నాటికి వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా కూడబెట్టగలిగారన్నది చిదంబర రహస్యమే. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2009 ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో వివరాల మేరకు ఆయన పేరుమీద సేవింగ్స్ అక్కౌంట్ లో అప్పట్లో లక్షా 93 వేల 797 రూపాయలు ఉన్నాయి. అలాగే ఆయన భార్య విజయలక్ష్మి సేవింగ్స్ అక్కౌంట్లో నాలుగు లక్షల 54 వేల 663 రూపాయలు ఉన్నాయి. ఇంకా ఆమె పేరుపై సెవింగ్స్ 40 లక్షల రూపాయల ఫిక్సెడ్ డిపాజిట్ ఉంది. ఇంకా వైయస్ పేరు మీద షేర్ మార్కెట్ లో 20 లక్షల రూపాయలు, ఆయన భార్య పేరు మీద 35 లక్షల 25 వేల రూపాయల విలువ చేసే షేర్లు ఉన్నాయి. అలాగే ఇద్దరి పేరు మీద చెరొక అరకేజీ అంటే మొత్తం కేజీ బంగారం ఉంది. ఇవి కాక కడప జిల్లా ఇడుపులపాయలో 39.52 సెంట్లు, అర ఎకరం తక్కువ 40 ఎకరాల భూమి ఉంది. అలాగే పులివెందుల పట్టణం రాజారెడ్డి స్ట్రీట్ లో 83 గజాల స్థలం వుంది. ఇది వైఎస్ 2009లో కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ లో ఉన్న ఆస్తులు. వైఎస్ కు అప్పట్లో కనీసం కారు కూడా లేదు. సరే 2004లో వైఎస్ సీఎం కా కముందు ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదాయపన్ను శాఖకు చూపించిన ఆస్తి కేవలం పది లక్షల రూపాయలు మాత్రమే. అయితే తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ పగ్గాలు చేపట్టిన తరువాత జగన్ ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. 2011 లో కడప లోక్ సభ స్థానానికి జగన్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ సమయంలో ఎన్నికల కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్లో ఆస్తి విలువ అక్షరాలా 365 కోట్లు. ఇక ఆయన భార్య భారతి పేరు మీద ఉన్న ఆస్తి విలువ 41 కోట్ల రూపాయలు. తండ్రి అధికారంలోకి రాక ముందు అంటే 2004 కు ముందు కేవలం పది లక్షల లోపు ఆదాయం చూపిన వ్యక్తి 2011 నాటికి వందలకోట్లు ఎలా కూడబెట్టగలిగారన్నది చిదంబర రహస్యమే కదా? తన వ్యాపార విజయ రహస్యం జగన్ దంపతులే వెల్లడించాలి. లేదా అక్రమాస్తుల కేసుల విచారణలో నిగ్గు తేలాలి. అది పక్కన పెడితే 13 ఏళ్ల కిందటే జగన్ 43 వేల కోట్ల ఆర్థిక నేరాలకు పాల్పడ్డారాని ఈడీ, సీబీఐలు కోర్టుకు తెలిపాయి.

# మహారాష్ట్రలో మొదలైన ఎన్నికల వేడి

మహారాష్ట్ర,పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే వైదొలిగిన మనోజ్ జరాంగే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ యూటర్న్ తీసుకున్నారు. 'మహా' ఎన్నికల నుంచి వైదొలిగారు. కాగా, నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరఫున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

# ఐఏఎస్ అధికారికి తృటిలో తప్పిన ప్రమాదం

అమరావతి, ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణీ ప్రసాద్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ వాహనాన్ని ఓవర్‌టెక్ చేయబోయి ప్రమాదవశాత్తు పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. అయితే, ప్రమాదం నుంచి ఆమె సురక్షితంగా బయటపడ్డారు. దీంతో భారీ ప్రమాదం తప్పినట్లయ్యింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సంఘటన జరిగిన తీరు గురించి ఆరా తీశారు. ఆమెను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా.. వాణీ ప్రసాద్ మొన్నటి వరకు తెలంగాణ కేడర్‌లో కొనసాగగా.. కేంద్ర ప్రభుత్వం ఆమెను ఏపీ కేడర్‌కు కేటాయించిన విషయం తెలిసిందే. ఆమె ఏపీ ప్రభుత్వంలో కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా పని చేస్తున్నారు.

# బీఆర్ఎస్ క్లోజ్?

హైదరాబాద్,MIM అధినేత అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతల్లో టెన్షన్ మొదలైంది. ఆయన నోరు విప్పితే ఏం మాట్లాడుతారో? ఏం బయట పెడుతారో అని కారు పార్టీ నేతలు కలవరపడుతున్నారట. అహంకారమే బీఆర్ఎస్ ఓటమికి కారణమని.. వారి జాతకం మొత్తం తన దగ్గర ఉందన్నారు అసదుద్దీన్. MIM అధినేత దగ్గర ఉన్న జాతకం ఏంటో అని పొలిటికల్ సర్కిల్లో జోరుగా చర్చ జరుగుతుంది. వాటిని బయట పెట్టాలని డిమాండ్స్ వినిపిస్తున్నాయి. ఆ స్టోరీ ఏంటో చూద్దాం.నోరు విప్పితే బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బంది అని హెచ్చరించారు MIM అధినేత అసదుద్దీన్ ఒవైసీ. బీఆర్ఎస్ జాతకం మొత్తం తన దగ్గర ఉందని.. మూసీ ప్రక్షాళనకు ప్రణాలికలు చేసింది మీరు కాదా అని హెచ్చరించారు ఒవైసీ. గత పదేళ్లలో మూసీ సుందరీకరణ పేరుతో ఎటువంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. 10 యేండ్లు పాటు అధికారంలో ఉండే సరికి నేతల్లో అహంకారం పెరిగిందని.. ప్రజలను పట్టించుకోలేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ కి అన్ని సీట్లు రావడానికి కారణం MIM అని వ్యాఖ్యానించారు. అహంకారంతోనే బీఆర్ఎస్ పార్టీ ఓడిందని.. అవసరమైతే వారి జాతకం మొత్తం బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలతో గులాబీ నేతల్లో టెన్షన్ మొదలైంది. రహస్య ఒప్పందాలు అన్ని బయటపెడితే పరిస్థితి ఏంటో అని ఆత్మ పరిశీలనలో కారు పార్టీ నేతలు ఆందోళన చెందుతున్నారట. ఇప్పటికే గడిచిన 10 ఏళ్లలో చేసిన అక్రమాలు అన్ని ఒక్కొకటి బయటపడుతున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ నేతలను కలవరపెడుతున్నాయి.ఇక కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై త్వరలోనే కమిషన్ నివేదిక ఖరారు చేసి ప్రభుత్వానికి ఇవ్వనుంది. ఇప్పటికే తప్పు చేసిన వారిని వదిలేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలానే విద్యుత్ కొనుగోలు విషయంలో కూడా భారీగా అవకతవకలు జరిగాయని కమిషన్ నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ఇచ్చింది. దీని పైన త్వరలోనే కేబినెట్ మీటింగ్ లో చర్చించి అవసరం అయితే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. నివేదిక ఆధారంగా చర్యలు తప్పవని.. మాజీ సీఎం కేసీఆర్, అప్పటి విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు.మరోవైపు ప్రతిపక్ష పాత్ర 100 శాతం నిర్వర్తిస్తాం అని చెప్పిన బీఆర్ఎస్.. ఆ దిశగా అడుగులు వెయ్యడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితమవుతున్నారని విమర్శను మూటగట్టుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎక్కడ కనిపించక పోవడం ఆ వాదనలను మరింత బలపరుస్తున్నాయి. ప్రతిపక్ష నేత హోదాలో కృష్ణా జలాల నీటి వాటాపై ఒకసారి నల్లగొండలో బహిరంగ సభ.. తరువాత కరీంనగర్ సభ.. ఎండిన పంట పొలాలను పరిశీలించేందుకు బస్సుయాత్ర.. బడ్జెట్ సమావేశాల్లో ఒకసారి మాత్రమే కేసీఆర్ బయట కనిపించారు. మిగిలిన సమయం అంతా ఆయన ఫాం హౌస్ కే పరిమితమవుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆరే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.అయితే వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ విఫలం

# సైబర్ సవాలు....



న్యూఢిల్లీ,అమృతంతో పాటు హాలాహలం పుట్టిందట. సౌకర్యాలెన్నో తెచ్చిన డిజిటల్ సాంకేతికత విసురు తున్న తాజా సవాళ్ళను చూస్తే అదే గుర్తొస్తుంది. రెచ్చిపోతున్న సైబర్ మోసగాళ్ళు, పెచ్చుమీరు తున్న డిజిటల్ స్కామ్‌ల సంఖ్యే అందుకు తార్కాణం. 'డిజిటల్ అరెస్ట్ మోసాల' బారినపడి ఓ రిటైర్డ్ ప్రొఫెసర్ రూ. 75 లక్షలు, ఓ పారిశ్రామికవేత్త రూ. 7 కోట్లు నష్టపోయిన కథనాలు అమాయ కుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. చదువు లేని సామాన్యుల దగ్గర నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్న వైనం అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా కొత్త రకం మోసాలూ అంతే వేగంగా ప్రభవించడం ఆది నుంచీ ఉంది. అయితే, అడ్డుకట్ట వేసినప్పుడల్లా మోస గాళ్ళు సైతం తెలివి మీరి కొత్త రీతుల్లో, మరింత సృజనాత్మకంగా మోసాలు చేయడమే పెను సవాలు. అనేక అంశాలతో ముడిపడ్డ దీన్ని గట్టిగా తిప్పికొట్టాలంటే ఏకకాలంలో అనేక స్థాయుల్లో చర్యలు చేపట్టాలి. అందుకు ప్రజా చైతన్యంతో పాటు ప్రభుత్వ క్రియాశీలత ముఖ్యం. సాక్షాత్తూ భారత ప్రధాని సైతం తన నెల వారీ 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో తాజాగా ఈ 'డిజిటల్ అరెస్ట్ మోసాల' గురించి ప్రస్తావించారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.బాధితులను ముందుగా ఫోన్‌లో సంప్రతించడం, మీ ఆధార్ నంబర్ %-% ఫోన్ నంబర్‌పై వెళుతున్న డ్రగ్స్ పార్సిల్‌ను పట్టుకున్నామనడం, ఆపై వాట్సప్, స్కైప్‌లలో వీడియో కాల్‌కు మారడం, తాము నిజమైన పోలీసులమని నమ్మించడం, నకిలీ పత్రాలు చూపి 'డిజిటల్ అరెస్ట్' చేసినట్టు బాధితులను భయపెట్టడం, ఆఖరికి వారి కష్టార్జితాన్ని కొల్లగొట్టడం 'డిజిటల్ అరెస్ట్ మోసాల' వ్యవహారశైలి. మోసగాళ్ళు తమను తాము పోలీసులుగా, సీబీఐ అధికారులుగా, మాదకద్రవ్యాల నిరోధక శాఖకు చెందినవారిగా, రిజర్వ్ బ్యాంక్ అధికారులుగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులుగా, చివరకు జడ్జీలమని కూడా చెప్పుకుంటూ... అమాయకులపై మానసికంగా ఒత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేసి ఆఖరికి వారి నుంచి లక్షల రూపాయల కష్టార్జితాన్ని అప్పనంగా కొట్టేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ స్కామ్, ట్రేడింగ్ స్కామ్, పెట్టుబడుల స్కామ్, డేటింగ్ యాప్‌ల స్కామ్... ఇలా రకరకాల మార్గాల్లో సైబర్ ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఏటేటా ఈ మోసాలు పెరుగు తున్నాయి. ఒక్క ఈ ఏడాదే కొన్ని వేల డిజిటల్ అరెస్ట్ మోసాలు వెలుగులోకి వచ్చాయి. రోజూ లెక్కకు మిక్కిలిగా నమోదవుతున్న ఈ సైబర్ నేరాల గణాంకాలు చూస్తే కళ్ళు తిరుగుతాయి. 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వస్తే, 2022లో 9.66 లక్షలు, గత ఏడాది 15.56 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇక, ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లోనే ఏకంగా 7.4 లక్షల ఫిర్యాదులు అందా యని నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ) కథనం.ఆర్థిక నష్టానికొస్తే జనవరి %-% ఏప్రిల్ మధ్య డిజిటల్ మోసాల వల్ల భారతీయులు రూ. 120 కోట్ల పైగా పోగొట్టుకున్నారు. అలాగే, ట్రేడింగ్ స్కామ్‌లలో రూ. 1420.48 కోట్లు, పెట్టుబడుల స్కామ్‌లలో రూ. 222.58 కోట్లు, డేటింగ్ స్కామ్‌లలో రూ. 13.23 కోట్లు నష్టపోవడం గమనార్హం. చిత్రమేమిటంటే, ఈ డిజిటల్ మోసాల్లో దాదాపు సగం కేసుల్లో మోసగాళ్ళు మయన్మార్, లావోస్, కాంబోడియాల నుంచి కథ నడిపినవారే!గమనిస్తే, గత పదేళ్ళలో భారతీయ మధ్యతరగతి వర్గం వార్షికాదాయం లక్షన్నర %-% 5 లక్షల స్థాయి నుంచి రూ. 2.5 %-% 10 లక్షల స్థాయికి మారిందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నివేదిక. సహజంగానే ఆర్థిక స్థాయితో పాటు మధ్యతరగతి అవసరాలు, ఆకాంక్షలూ పెరిగాయి. కాలంతో పాటు జీవితంలోకి చొచ్చుకువచ్చిన డిజిటల్ సాంకేతికతను అందరితో పాటు అందుకోవాల్సిన పరిస్థితి. డిజిటల్ అక్షరాస్యత లేకపోయినా డిజిటల్ చెల్లింపు వేదికలు సహా అన్నీ అనివార్య మయ్యాయి. అయితే, సౌకర్యంతో పాటు సవాలక్ష కొత్త సవాళ్ళనూ ఆధునిక సాంకేతికత విసిరింది. అవగాహన లేమితో సామాన్యుల మొదలు సంపన్నుల దాకా ప్రతి ఒక్కరూ మోసపోతున్న ఘటనలు ఇటీవల పెరిగిపోతున్నది అందుకే. జీవితమంతా కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ము ఇలా మోసాల పాలవుతుండడంతో మధ్యతరగతి సహా అందరిలోనూ ఇప్పుడు భయాందోళనలు హెచ్చాయి. దీన్ని ఎంత సత్వరంగా, సమర్థంగా పరిష్కరిస్తామన్నది కీలకం. ప్రధాని చెప్పినట్టు 'డిజిటల్‌గా అరెస్ట్' చేయడమనేదే మన చట్టంలో లేదు. అసలు ఏ దర్యాప్తు సంస్థా విచారణకు ఫోన్ కాల్, వీడియో కాల్ ద్వారా సంప్రతించదు. కానీ, అలా అబద్ధపు అరెస్ట్‌తో భయపెట్టి డబ్బు గుంజడం మోసగాళ్ళ పని. అది జనం మనసుల్లో నాటుకొనేలా చేయాలి. డిజిటల్ నిరక్షరాస్యతను పోగొట్టి, సాంకేతికతపై భయాలను తొలగించాలి. సరిగ్గా వాడితే సాంకేతికతలో ఉన్న లాభాలెన్నో గ్రహించేలా చూడాలి. క్షణకాలం సావధానంగా ఆలోచించి, అప్రమత్తమైతే మోస పోమని గుర్తించేలా చేయాలి. ఒకవేళ మోసపోతే, ఎక్కడ, ఎలా తక్షణమే ఫిర్యాదు చేసి, సాంత్వన పొందాలన్నది విస్తృత ప్రచారం చేయాలి. మోసాలను అరికట్టి, అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలను చేపట్టాలి. మన సైబర్ భద్రతా వ్యవస్థను ఎప్పటికప్పుడు తాజా అవస రాలకు అనుగుణంగా నవీకరించాలి.అన్ని రకాల సైబర్ నేరాలపై చర్యల్లో సమన్వయానికి కేంద్రం ఇప్పటికే ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐసీ4)ను నెలకొల్పింది. తీరా దాని పేరు మీదే అబద్ధాలు, మోసాలు జరుగుతున్నందున అప్రమత్తత పెంచాలి. అవసరంతో పని లేకుండా వ్యక్తిగత సమాచారాన్ని అన్నిచోట్లా అడగడాన్నీ, అందించాల్సి రావడాన్నీ నివారించాలి. ఎంతైనా, నిరంతర నిఘా, నిర్దిష్టమైన అవగాహన మాత్రమే సైబర్ మోసాలకు సరైన విరుగుడు.

# అమెరికా కొత్త ఆంక్షలు!

అమెరికా,అనుకున్నది సాధించటం కోసం, మాట వినని దేశాలను దారికి తెచ్చుకోవటం కోసం ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించటం అమెరికాకు అలవాటైన విద్య. దాన్ని సహేతుకంగా వినియోగిస్తున్నామా... ఆశించిన ఫలితాలు వస్తున్నాయా దుష్పరిణామాలు పుట్టుకొస్తున్నాయా అనే ఆలోచన దానికి ఎప్పుడూ రాలేదు. 'ప్రపంచంలో అగ్రజులం, మన మాట చెల్లుబాటు కావాలంతే...' అన్న పట్టింపే అధికం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి తోడ్పడుతున్నారని ఆరోపిస్తూ ప్రపంచవ్యాప్తంగా 400 సంస్థలపైనా, వ్యక్తులపైనా ఆంక్షలు విధిస్తున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ గురువారం ప్రకటించింది. ఇందులో మన దేశానికి సంబంధించి 19 ప్రైవేటు సంస్థలున్నాయి.ఇంకా ఈ జాబితాలో చైనా, మలేసియా, థాయ్‌లాండ్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తదితరాలున్నాయి. ఈ దేశాలన్నీ రష్యాకు ఉపకరణాలు, విడిభాగాలు పంపుతున్నాయనీ, వీటితో ఆయుధాలకు పదునుపెట్టుకుని రష్యా ఉక్రెయిన్‌పై దురాక్రమణ యుద్ధం కొనసాగిస్తోందనీ అమెరికా ఆరోపణ. వీటిల్లో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, విమాన విడిభాగాలూ ఉన్నాయంటున్నది. పరాయి దేశాలపై ఆంక్షలు విధించేందుకు ఏ దేశానికైనా హక్కుంటుంది. కానీ ఆ దేశాలతో ఉన్న స్నేహసంబంధాలూ, ద్వైపాక్షిక ఒప్పందాలూ వగైరా చూసుకోవటం, అంతకుముందు సంబంధిత దేశాలతో చర్చించటం కనీస మర్యాద. అమెరికా ఎప్పుడూ ఈ మర్యాద పాటించిన దాఖలా లేదు.ఎప్పుడూ స్వీయప్రయోజనాలే పరమావధిగా భావించే అమెరికా తన విదేశాంగ విధాన లక్ష్యాలను నెరవేర్చుకోవటానికి ఆంక్షల్ని ఆయుధంగా మలుచుకోవటం పాత కథే. అయితే ఈమధ్యకాలంలో ఇది బాగా ముదిరిందని ఒక అధ్యయనం చెబుతోంది. దాని ప్రకారం మొదటి ప్రపంచయుద్ధానికీ (1914%-%18), 2000 సంవత్సరానికీ మధ్య అమెరికా 200కు పైగా ఆంక్షలు విధించిందని తేలింది. చిత్రంగా అటు తర్వాత ఈ రెండు దశాబ్దాలపైగా కాలంలో ఈ ఆంక్షలు తొమ్మిదిరెట్లు పెరిగాయని ఆ అధ్యయనం వివరిస్తోంది. అంటే ఎనిమిది దశాబ్దాల కాలంలో అమెరికా విధించిన ఆంక్షల సంఖ్య చాలా స్వల్పం. జాతీయ భద్రత, విదేశాంగ విధానం, ఆర్థికాంశాలు... ఒకటేమిటి అనేకానేక అంశాల విషయంలో ఈ ఆంక్షల జడి పెరిగిపోయింది. క్యూబా, వెనెజులా, ఇరాన్, ఇరాక్ తదితర దేశాలు ఈ ఆంక్షల పర్యవసానాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నాయి. అసలు అవతలి దేశంనుంచి ఆశిస్తున్నదేమిటో చెప్పకుండానే వీటిని వినియోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. సాఫల్య వైఫల్యాలను అమెరికా గమనంలోకి తీసుకుంటున్నదా లేదా అనే సంశయం కూడా లేకపోలేదు. ఎందుకంటే ఈ మొత్తం ఆంక్షలవల్ల నెరవేరిన ప్రయోజనాలు ఆశించిన లక్ష్యాల్లో 34 శాతం దాటవన్నది ఆ అధ్యయన సారాంశం. ఈ ఆంక్షలు వికటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఇరాక్‌లో రసాయన ఆయుధాలున్నాయని ప్రపంచాన్ని నమ్మించి ఆ దేశంపై దండెత్తిన అమెరికా అంతకుముందూ ఆ తర్వాత దాన్ని ఆంక్షల చక్రబంధంలో బంధించింది. అందువల్ల పసిపిల్లలకు పాలడబ్బాలు మొదలుకొని ప్రాణావసరమైన ఔషధాల వరకూ ఎన్నో నిత్యావసరాలు కరువై లక్షలమంది మృత్యువాత పడ్డారు. తాను ఆంక్షలు విధించటంతో సరిపెట్టక మిత్రులైన పాశ్చాత్య దేశాలను కలుపుకోవటం అమెరికా విధానం. అంతా అయినాక, ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ ఉసురు తీశాక అక్కడ రసాయన ఆయుధాలున్నాయనటం పచ్చి అబద్ధమని తేలింది. మరి లక్షలమంది జనం ఉసురు తీసిన పాపం ఎవరిది? ఇరాన్‌లో సరేసరి... అక్కడ తన అనుకూలుడైన ఇరాన్ షా పదవీ భ్రష్టుడైంది మొదలుకొని ఆంక్షల పరంపర కొనసాగిస్తూనే



ఉంది. ఇందువల్ల మన దేశం సైతం ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. అందుకే ఈ అర్థరహిత ఆంక్షల్ని దాటుకుని, నష్టం కనిష్ట స్థాయిలో ఉండేలా తెలివిగా వ్యవహరించే దేశాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది.మధ్య యూరప్ దేశాలకు రష్యాతో ఉన్న వాణిజ్యం ఉక్రెయిన్ యుద్ధం తర్వాత 5 శాతం తగ్గింది. అదే సమయంలో రష్యాకు ఆర్మేనియా, యూఏఈ, కజఖ్‌స్తాన్, ఉజ్బెకిస్తాన్, హాంకాంగ్‌లతో వాణిజ్యం పెరిగింది. మరోపక్క ఈ దేశాలన్నిటితో యూరప్ దేశాల వాణిజ్యం ఎన్నో రెట్లు పెరిగింది. అంటే రష్యానుంచి కొనుగోలు చేస్తున్న సరుకంతా ఈ దేశాలు యూరప్ దేశాలకు తరలిస్తున్నాయి. ఇక ఆంక్షల ప్రయోజనం ఏం నెరవేరినట్టు? రష్యా నుంచి మన ముడి చమురు దిగుమతులు భారీగా పెరగటం, యూరప్ దేశాలకు శుద్ధిచేసిన చమురునూ, గ్యాస్‌నూ మన దేశం విక్రయించటం ఇటీవలి ముచ్చట.అసలు ఆంక్షల వల్ల ఒరిగేది లేకపోగా నష్టం ఉంటుందని అమెరికా గుర్తించకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. భారత్ మిత్రదేశం. అసలే అమెరికాలో స్థిరపడిన ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర విషయంలో ఇటీవల సంబంధాలు దెబ్బతిన్నాయి. అవి మరింత దిగజారేలా ఆంక్షలకు దిగటం నిజంగా ప్రయోజనాన్ని ఆశించా లేక నాలుగురోజుల్లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో గొప్పలు చాటుకోవటానికా అన్నది అర్థంకాని విషయం. ఒకపక్క ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను నిలువరించటం కోసమని తనకు తోచినట్టు చేసుకుపోతున్న అమెరికా... గాజా, వెస్ట్‌బ్యాంక్, లెబనాన్‌లలో రోజూ వందలమందిని హతమారుస్తున్న ఇజ్రాయెల్ విషయంలో ఎందుకు నోరెత్తటం లేదు? తనవరకూ అమలు చేసుకుంటూ పోతానంటే అమెరికా విధించిన ఆంక్షలపై ఎవరికీ పెద్దగా అభ్యంతరం ఉండదు. కానీ అదే పని అందరూ చేయాలని శాసించటం తెలివితక్కువతనం. ఈ ఇంగితజ్ఞానం అమెరికాకు ఎప్పటికి అలవడుతుందో?!

## ఏపీలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

అమరావతి,రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడనుంది. వైసీపీ పాపాల ఎఫెక్ట్.. ఇప్పుడు ప్రజలపై పడనుంది. విద్యుత్ వినియోగదారుల నెత్తిన మళ్లీ ట్రూ అప్ ఛార్జీల పిడుగు పడనుంది. ఇంధన సర్దుబాటు ఛార్జీల కింద డిస్కమ్‌లు రూ. 11,826 కోట్ల ప్రతిపాదనలను ఈఆర్సీకి పంపాయి. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఈఆర్సీకి ఈ ప్రతిపాదనలు పంపాయి డిస్కమ్‌లు. అయితే, డిస్కమ్‌ల ప్రతిపాదలను ఏపీఈఆర్సీ ఇప్పుడు బహిర్గతం చేసింది. ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదీ లోగా లిఖిత పూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని ఈఆర్సీ కోరింది. ఇప్పటికే 2022-23 ఇంధన సర్దుబాటు పేరిట రూ. 6,200 కోట్లకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది.

# కార్తీక తొలి సోమవారం

హైదరాబాద్,కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణలో వేములవాడ, కోటి లింగాల, కాళేశ్వరం, ధర్మపురి, బాసరలతోపాటు ప్రధానాలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దసంఖ్య లో కార్తిక దీపాలను వెలిగించారు. ఇక వేయి స్తంభాల గుడిలో భక్తులరద్దీ నెలకొంది. భక్తులు శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే ఎపిలో పంచారామ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర క్షేత్రాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. పలు ఆలయాలతో పాటు, నదీతీరాల్లో భక్తుల సందడి కనిపించింది. పుణ్యస్నానాలు చేసి శివుడికి అభిషేకాలు నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో సోమావరం కూడా భారీగా భక్తులు తరలి వచ్చారు. కార్తీక మాసం సోమవారం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. సత్యనారాయస్వామి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

హైదరాబాద్,మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# లిక్కర్తోనే...

హైదరాబాద్,తెలంగాణలో మద్యం ధరలను సవరించేందుకు ఆబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది. ఏపీలో రేట్లతో సమానం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీని కోసం త్వరలోనే బీరుపై ?20, లిక్కర్‌పై క్వార్టర్‌కు ?20 నుంచి ?70 దాకా రేట్లు పెంచే ఆలోచనలో అధికారులున్నారు. ధరలు పెంచడం ద్వారా ప్రతి నెలా ?1000 కోట్లు అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.రాబోయే అయిదు నెలల్లో మరో 5 వేల కోట్ల రూపాయలు అదనంగా ఖజానాకు చేరే అవకాశం ఉంది. దీంతో ఎక్సైజ్ శాఖ నుంచి ఏడాదికి ?40 వేల కోట్లకు పైగానే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

పెరుగుతున్న గుడుంబా కేసులు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఎక్సైజ్ శాఖలో ఆదాయం రావడం లేదు. రాష్ట్రంలో గుడుంబాతో పాటు అక్రమ మద్యం తయారీ, సరఫరా, విక్రయాలు పెరిగాయని ఆ శాఖ ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల్లో నమోదు చేసిన కేసుల సంఖ్య స్పష్టం చేస్తోంది.గత ఏడాది మొదటి ఆరు నెలల్లో 9,108 గుడుంబా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది అదే సమయంలో 18,826 కేసులు నమోదు అయ్యాయి. అంటే రెట్టింపు కేసులు నమోదు కావడంతో పాటు పది వేల మందికి పైగానే గుడుంబా కేసుల్లో అరెస్టు చేశారు

అనుకున్న ఆదాయం రాలే..

అక్రమ మద్యం సరఫరా, గుడుంబా తయారీని అరికట్టేందుకు ఆబ్కారీ శాఖ అధికారులు కఠినంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇదే సమయంలో ఈ ఆర్థిక సంవత్సరానికి ఎక్సైజ్ శాఖ ద్వారా వ్యాట్, ఎక్సైజ్ డ్యూటీ ద్వారా ?36 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ ఆర్థిక ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల్లో ఆబ్కారీ శాఖకు వచ్చిన ఆదాయం ఎక్సైజ్ డ్యూటీ ద్వారా ?9,493 కోట్లు, వ్యాట్ ద్వారా మరో ?8,040 కోట్లు వచ్చింది. అంటే ఇప్పటి వరకు ఆ రెండింటి ద్వారా దాదాపు ?17,533 కోట్ల రాబడి వచ్చినట్లు ఆబ్కారీ శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. మిగిలిన ఆరు నెలల్లో ఇదే మొత్తం వస్తుందని అంచనా వేస్తే, ఈ ఆర్థిక సంవత్సరం ?35,000 కోట్లకు మించే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.ధరలను సవరించే అవకాశం..ఇటీవల వాణిజ్య పన్నులు, ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వితో సమీక్ష చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాబడులను పెంచే ఆలోచనలతో ముందుకు వెళ్లాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే గుడుంబా, అక్రమ మద్యం నిరోధానికి కఠిన చర్యలు చేపట్టారు. ప్రత్యేక బృందాలు అదే పనిలో ఉన్నట్లు ఆబ్కారీ శాఖ అధికారులు చెబుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నట్లు విమర్శలు రావడంతో గత ప్రభుత్వం 2023 మే నెలలో బీరుపై ?10, లిక్కర్‌పై ?20 లెక్కన తగ్గించింది. ఆదాయం పెంచాలని రేవంత్ సర్కారు భావిస్తుండడంతో గతంలో తగ్గించిన ధరలతో పాటు మరికొంత అదనంగా చేర్చి ధరలు పెంచాలని ఆబ్కారీ శాఖ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో మద్యం ధరలను వీలైనంత త్వరగా సవరించాలని ఎక్సైజ్ శాఖ యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.లిక్కర్ ధరల పెంపు ఇలా..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీరు ధర ?170 నుంచి ?200 వరకు ఉండగా, ఇక్కడ ?150 నుంచి ?180 వరకు ఉన్నట్లు మందుబాబులు చెబుతున్నారు.తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో బీరుపై కనీసం ?20 పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా లిక్కర్‌పై మూడు, నాలుగు బ్రాండ్లపై క్వార్టర్‌పై ?20 ధర పెంచనుండగా, మిగిలిన బ్రాండ్ల క్వార్టర్‌పై ?50 నుంచి ?70 వరకు పెంచనున్నట్లు తెలుస్తోంది. ఒక్కో ఫుల్ బాటిల్‌పై ?80ల నుంచి ?300 వరకు పెంచాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇలా పెంచినట్లయితే ఇప్పుడున్న ధరల కంటే 15 శాతం నుంచి 20 శాతానికి పైగా ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఖజానాకు దండిగా ఆదాయం..

వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్‌లు, క్లబ్‌లు, పబ్‌లు

